## మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

నల్లగొండ, నవంబర్ 14 : నల్లగొండ పట్టణానికి చెందిన మహ్మద్ జహంగీర్ , మహ్మద్ ఆజ్మాతుల్లాఖాన్ , మహ్మద్ గౌస్, ఇంతియాజ్ మోహినోద్దీన్ , ఆనాస్ స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో చిట్యాలలో మంగళవారం మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు షాహేద్ బేగ్, జాఫార్‌పటేల్, పట్టణ ఉపాధ్యక్షుడు జాఫర్, అజయ్ కుమార్ పాల్గొన్నారు.

## నేడు మర్రిగూడ మండలంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రచారం

మర్రిగూడ, నవంబర్ 14 : మండలంలోని నామాపురం, కొట్టాల, మేటిచందాపురం, సరంపేట, లెంకలపల్లి, కమ్మగూడెం, దామెరభీమనపల్లి, వట్టిపల్లి, రాజపేటతండా, మర్రిగూడ, కొండూరు గ్రామాల్లో బుధవారం మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్‌యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం నామాపురంలో ప్రచారం ప్రారంభమై.. రాత్రి కొండూరులో ముగుస్తుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ భవిత భద్రం

- కాంగ్రెస్‌కు ఓటేస్తే 3 గంటలు
- బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేస్తే 24 గంటల కరెంట్
- మద్దిరాల మండల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మద్దిరాల, నవంబర్ 14 : పుట్టిన బిడ్డ తల్లి ఒడిలో ఉంటే ఎంత భద్రంగా, హాయిగా ఉంటుందో అలాగే కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ చేతిలో ఉంటేనే మన భవిష్యత్ బాగుంటుందని బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని చిననెమిల, గుట్టకాడితండా, మామిండ్లమడవ, తూర్పుతండా, జి కొత్తపల్లి, ముకుందాపురం, మద్దిరాల గ్రామాల్లో వాడవాడలా తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇప్పుడు అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమం ఇంతకు రెట్టింపుతో అమలు కావాలంటే కేసీఆర్ గెలవాలి. కేసీఆర్ గెలవాలంటే కారు గుర్తు మీద ఓటు వేయాలని సూచించారు. మూడోసారి అధికారంలోకి వస్తే రూ.400కే గ్యాస్ సిలిండర్, కేసీఆర్ ఆరోగ్య బీమా, సౌభాగ్యలక్ష్మి పేరుతో అర్హులైన మహిళలకు నెలకు రూ.3 వేలు అందివ్వనున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలో 11 వేల మందికి కల్యాణలక్ష్మి చెక్కులు అందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవని చెప్పారు. మన సంక్షేమం కోసం ఆలోచన చేసిందెవరో గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. రైతాంగాన్ని ఆదుకోవాలనే సమున్నత లక్ష్యంతో 24 గంటల కరెంట్ ఇస్తూ ధరణి ద్వారా పట్టాదారు పాస్ పుస్తకాలు పక్కాచేసి రైతు బంధుతో ఎకరానికి ఏడాదికి రూ.10 వేలు ఇస్తున్నట్లు వెల్లడించారు. మరోమారు అవకాశం ఇస్తే పంట పెట్టుబడి సాయం ఎకరాకు రూ.16 వేలు ఇవ్వనున్నట్లు వివరించారు. ఎన్నికలప్పుడు రంగుల జెండాలు ఏసుకొని వచ్చి అటు ఇటు ఎగిరే ప్రయత్నం తప్పా మళ్లా ఓడిపోతే ఐదేండ్లు కనపడని ప్రతిపక్ష నాయకులను ప్రజలు నిలదీయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్ఏ రజాక్, వైస్ జడ్పీటీసీ కన్న సురాంబావీరన్న, ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు దుగ్యాల రవీందర్‌రావు, మల్లు కపోతంరెడ్డి, ఆకుల ఉప్పలయ్యగౌడ్, సర్పంచులు సూరారపు గౌతమిరాజు, భూక్య లక్ష్మీవీరన్న, అక్కిరెడ్డి జ్యోతీ ఉపేందర్‌రెడ్డి, షేక్ ఇంతియాజ్ రజాక్, ఎంపీటీసీలు సుంచు అవిలయ్య పాల్గొన్నారు.0త



మద్దిరాల : చిననెమిల గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



శాలిగౌరారం : బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

## అభివృద్ధికి అండగా బీఆర్ఎస్‌లో చేరికలు

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

శాలిగౌరారం, నవంబర్ 14 : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమానికి అండగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ తెలిపారు. మండలంలోని మాధారం కలాన్ గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన 10 కుటుంబాలు తిరుమలగిరిలోని ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు మామిడి సర్వయ్య, మామిడి రమేశ్, తోటకూరి వంశీ, షరీఫ్ తదితరులు ఉన్నారు.

# ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

- కేంద్ర ఎన్నికల పరిశీలకులు బాలసుబ్రహ్మణ్యం

నల్లగొండ ,నవంబర్ 14 : ఎన్నికలు స్వేచ్ఛయుత వాతావరణంలో నిర్వహించడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని కేంద్ర ఎన్నికల పరిశీలకులు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో మంగళవారం మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ విధానాన్ని పరిశీలిస్తూ ఎలాంటి తప్పిదాలు ఉల్లంఘనలు జరిగిన రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల పరిశీలకుల దృష్టికి తీసుకుపోవాలన్నారు. పోలింగ్‌కు గంట ముందు మాక్ పోలింగ్ నిర్వహించాలని , పోలింగ్ స్టేషన్లు పరిశీలించాలని సూచించారు. అభ్యర్థికి ఒక పోలింగ్ ఏజెంట్ మాత్రమే ఉండేలా చర్యలు తీసుకుంటూ, ఓటర్లు వరుస క్రమంలో వచ్చేలా చూడాలన్నారు. పోలింగ్ విధానాన్ని పరిశీలించి మైక్రో అబ్జర్వర్లకు ఇచ్చిన ఫార్మట్‌లోనే నివేదిక ఇవ్వాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రంలో పోలింగ్ విధానాన్ని , ఈవీఎం, వీవీ ప్యాట్లను వినియోగించే విధానాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఫారం- 12 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో కలెక్టర్ ఆర్.వీ. కర్ణన్ ,పరిశీలకులు అవినాశ్, చపాపంవత్ , కన్నన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.వీ. కర్ణన్

### రెండో విడుత ర్యాండమైజేషన్ ప్రక్రియ

సాధారణ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం పోలీస్ సిబ్బందికి రెండో విడుత ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్.వీ .కర్ణన్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది ఆయా నియోజకవర్గాల్లో పనిచేస్తున్న వారికి వేరే నియోజకవర్గాల్లో విధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ నెల 30 న పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అనంతరం పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే ప్రీసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రీసైడింగ్ అధికారులు , ఇతర అధికారులను రెండోవిడుత ర్యాండమైజేషన్ ద్వారా నియోజకవర్గాలకు కేటాయించినట్లు చెప్పారు. ఈ ప్రక్రియ సాధారణ ఎన్నికల పరిశీలకులు బాలసుబ్రహ్మణ్యం , ఆర్.కన్నన్, అవినాశ్, చపాంవత్ సమక్షంలో నిర్వహించారు.



శాలిగౌరారం:ఉప్పలంచలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకన్న గౌడ్

## ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కు మద్దతుగా ప్రచారం

శాలిగౌరారం, నవంబర్ 14: ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయనకు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని రామంజాపురం, ఉప్పలంచ, తక్కెళ్లపహాడ్, బైరవునిబండ గ్రామాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చాడ హతీశ్‌రెడ్డి, మామిడి సర్వయ్య, సర్పంచులు జటంగి శంకర్, బండారు మల్లయ్య, వేల్పుల స్వప్నానరేందర్, నాయకులు కంబాలపల్లి కృష్ణయాదవ్, గుజిలాల్ శేఖర్‌బాబు, ఏమిరెడ్డి రవీందర్‌రెడ్డి, సుల్తాన్ ఎల్లయ్య, ఈదుల కంటి యాదయ్య, ముక్కాముల గణేశ్, భూపతి భిక్షం, రుద్రారం మల్లేశ్, రొండి వెంకన్న, రాపాక రాజు, బొల్లికొండ గణేశ్, గద్దపాటి సైదులు, మామిడి రమేశ్, మహేశ్వరం వెంకన్న, లక్ష్మారెడ్డి, మాద రమేశ్, గణేశ్, బొడ్డు విజయ్ పాల్గొన్నారు.

## భారీగా మద్యం పట్టివేత

కట్టంగూర్, నవంబర్ 14 : మండలంలోని కురుమర్తి గ్రామంలోఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విస్తృతంగా తనిఖీ చేసి ఇద్దరు వ్యక్తుల వద్ద మొత్తం 131 బీరు బాటిళ్లు పట్టుకున్నారు. దీనికి సంబంధించి నల్లగొండ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ శంభుప్రసాద్, ఏఈఎస్ కిషన్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. దాడుల్లో మొత్తం రెండు కేసులు నమోదు చేసి రూ.21,287 సరుకు సీజ్‌చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మద్యం విక్రయాలకు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే ఎక్సైజ్ కార్యాలయానికి తెలపాలన్నారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ నాయక్, ఎస్ఐ శివ కృష్ణ, కానిస్టేబుళ్లు శేఖర్‌రెడ్డి, బ్రహ్మం, రమేశ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న బీరు బాటిళ్లతో అధికారులు

## ఎమ్మెల్యే కిశోర్‌కే ఎమ్మార్పీస్ మద్దతు

శాలిగౌరారం, నవంబర్ 14 : తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను మరో సారి గెలిపించుకునే బాధ్యత మాదేనని, కిశోర్‌కుమార్‌కు ఎమ్మార్పీస్ సంపూర్ణ మద్దతునిస్తుందని టీఎమ్మార్పీస్ మండలాధ్యక్షుడు సిర్పంగి నరేశ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకురుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగలను ఏనాడు గుర్తించని మందుల సామేల్ ఈరోజు మాదిగలను అడ్డుపెట్టుకొని జాతిని మోసం చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కు ఓటు వేసి గెలిపిస్తామని అన్నారు. సమావేశంలో రుద్రారం మల్లేశ్, మెరుగు నర్సయ్య, బోడ నర్సయ్య, తాటిపాముల వెంకటేశ్వర్లు, మణికొండ రవి, బట్ట లక్ష్మీనారాయణ, వెంకన్న, పరశురాములు, సైదులు, కృష్ణ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌కు మద్దతు తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు